News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :203 | ఖమ్మం | శనివారం, ఆగస్టు 29, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# రేవంత్ రెడ్డికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది



- సీఎంకు బంగారు రాఖీ కట్టిన కొండా సురేఖ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రులు కొండా సురేఖ, సీతక్క
- సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన కొండా సురేఖ
- తాను అందరికీ సోదరినేనని వ్యాఖ్య

హైదరాబాద్

రక్షాబంధన్‌ను పురస్కరించుకొని మంత్రులు కొండా సురేఖ, సీతక్క సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టారు. పరకాల వివాదం తర్వాత తొలిసారి ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన కొండా సురేఖ రేవంత్ రెడ్డికి బంగారు రాఖీ కట్టారు. ఆయనతో పాటు కుటుంబసభ్యులకూ రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా 'సీఎం రేవంత్ రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. సీఎం మనవడు, అల్లుడికి కూడా రాఖీ కట్టాను. వివరాలు 2లో..



## శాంతియుత పరిష్కారానికి ఇరుదేశాలు అంగీకారం

- భారత్-చైనా సరిహద్దు వివాదం
- సరిహద్దు ఒప్పందంపై భారత్-చైనా చర్చలు
- త్వరలోనే సానుకూల ఫలితాలు- భారతవిదేశాంగ శాఖ వెల్లడి
- సరిహద్దులను గుర్తించే ప్రక్రియలో వీలైనంత త్వరగా మంచి ఫలితాలు సాధించాలని ఇరుదేశాలు నిర్ణయించాయి

## రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా గట్టిగా
# వాదించండి

- నీటిపారుదలశాఖ సమీక్షలో సీఎం దిశానిర్దేశం
- అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- సుప్రీంకోర్టు, సీడబ్ల్యూసీ, కేఆర్ఎంబీలో వాదించాల్సిన అంశాలపై సమీక్ష
- మహారాష్ట్ర, ఏపీతో వివాదాలపై అధికారులు, న్యాయవాదులు తెలంగాణ వైఖరిని స్పష్టం చేయాలని ఆదేశం



హైదరాబాద్

అంతర్రాష్ట్ర జల వివాదాలపై వివిధ వేదికలపై రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా గట్టిగా వాదించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. సెప్టెంబరు 1న తుమ్మిడిహట్టిపై దిల్లీలో జరగనున్న అధికారుల భేటీ, సెప్టెంబరు 7న సీడబ్ల్యూసీ హైలెవెల్ కమిటీ సమావేశ ఎజెండాపై చర్చించినట్లు తెలుస్తోంది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నీటిపారుదల శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మహారాష్ట్ర, ఏపీతో వివాదాలపై అధికారులు, న్యాయవాదులు తెలంగాణ వైఖరిని స్పష్టం చేయాలని సీఎం సూచించినట్లు సమాచారం. సుప్రీంకోర్టు, కేంద్ర జలవనరుల సంఘం, కృష్ణా, గోదావరి నదీ జలాల నిర్వహణ బోర్డుల్లో ఉన్న వివిధ కేసులపై సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించారు. కేసులు ఏ దశలో ఉన్నాయి?, ఇతర రాష్ట్రాల వాదనలేంటి, తెలంగాణ ప్రయోజనాలు వంటి అంశాలపై సీఎం ఆరా తీసినట్లు సమాచారం. సమీక్షలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివరాలు 2లో..



## నేపాల్‌లో 579 మంది మృతి

- కిలో మీటర్ల దూరం కొట్టుకువచ్చిన మృతదేహాలు
- 1924 మంది గల్లంతు
- రసువా జిల్లాలో కొన్ని అడుగుల ఎత్తున మొదలైన వరద, బురద ప్రవాహం
- దిగువకు ప్రవహించి పలు జిల్లాల్లో బీభత్సం
- పలు భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి
- వాహనాలు కాగితపు పడవల్లా కొట్టుకుపోయాయి
- టిబెట్‌లోనూ వరద భారీ విధ్వంసం సృష్టించింది. భవనాలకు భవనాలే నేలమట్టమయ్యాయి.

## చైనాలో భూకంపం



- రిక్టర్‌స్కేల్‌పై 5.1 తీవ్రతతో నమోదు
- నేపాల్‌లో మరో హెచ్చరిక జారీ
- చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లో భూకంపం
- భూమికి 13 కి.మీ. లోతులో ప్రకంపనలు
- వరద ప్రవాహం పెరిగే అవకాశం
- రెస్క్యూ టీమ్‌ను వెనక్కి రప్పిస్తున్న అధికారులు

## లక్కీ డ్రాతోనే క్యూర్ పరిధిలో
# ఇందిరమ్మ ఇళ్లు




- మరో 10 రోజుల్లో రెండో విడత : పొంగులేటి
- అర్హులైన పేదలకు ఇళ్లు ఇస్తున్నామన్న మంత్రి పొంగులేటి
- మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడి
- నాంపల్లి, రాజేంద్రనగర్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో నేడు లబ్ధిదారుల ఎంపిక

హైదరాబాద్

తెలంగాణలో ప్రభుత్వం తరఫున ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తూ, అర్హులైన పేదలకు ఇళ్లను కేటాయిస్తున్నామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఆయన మాట్లాడారు. నాంపల్లి, రాజేంద్రనగర్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులందరికీ ఇళ్లు ఇచ్చామన్న ఆయన, మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేస్తామని మంత్రి తెలిపారు. ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటి వరకు హైదరాబాద్‌లోని 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు పూర్తి చేసినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రెండు, మూడు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణం ప్రారంభిస్తారని, వాటిని ఏడాదిలోపే పూర్తి చేసి ఆడబిడ్డల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి? ఇస్తామని ప్రకటించారు. ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోమని మంత్రి స్పష్టం చేశారు. 10 సంవత్సరాల తర్వాత ఇంటిని అమ్ముకునే హక్కు వస్తుందని చెప్పారు. ఇల్లు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వివరాలు 2లో..

## సహాయక చర్యలకు అత్యంత ప్రాధాన్యత

- నెల జీతం విరాళంగా ఇచ్చిన నేపాల్ మంత్రులు
- నేపాల్‌లో వరద సహాయక చర్యలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సమీక్ష
- నేపాల్ వరదల బాధితులను ఆదుకునేందుకు ప్రధాని, మంత్రుల కీలక నిర్ణయం

# మీ పేర్లు మేం చదవలేం



## సర్ జాబితాలో ఓటర్ల చిక్కులు

- చాయ్ తాగి – బిస్కెట్ తిని సాదాసీదాగా వెళ్లిపోయారు 'సర్?'!
- 20 పోలింగ్ కేంద్రాలను కలిపి ఒకేచోట సమావేశాలు
- అధికారులు ఫొటోలు దిగి, చాయ్ తాగి, బిస్కెట్లు తిని వెళ్లిపోయారని విమర్శలు
- పాతబస్తీలో పరిస్థితి మరీ దారుణం

హైదరాబాద్

ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితాపై గురువారం జరిగిన గ్రామ సభలు సాదాసీదాగా ముగిశాయి. ప్రధానంగా హైదరాబాద్ నగరంలో మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల సంఘం ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని ఆదేశించినా కానీ ఏ ఒక్క పోలింగ్ కేంద్రంలోనూ అధికారులు ఓటరు జాబితా చదవలేదు. అంతేకాదు కొన్ని సభల్లో ఫారాలను సైతం తీసుకుని రాలేదు. ఫొటోలు దిగి, చాయ్ తాగి, బిస్కెట్లు తిని వెళ్లిపోయారని పలువురు ఆరోపిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 36,353 వివరాలు 2లో..

# మీ పేర్లు మేం చదవలేం

-మొదటిపేజీ తరువాయి

పోలింగ్ కేంద్రాల పరిధిలో సభలను నిర్వహించారు. ఈ సమావేశాల్లో కొన్ని ప్రాంతాల్లో 6, 7, 8 ఫారాలను అసలు తీసుకురాలేదు. కొన్ని ప్రాంతాల్లో ఓటరు సమోదు, సవరణ పత్రాలనూ పంపిణీ చేసినప్పటికీ వాటి గురించి వివరించలేదు. నిరక్షరాస్యులు, ఓటరు జాబితాలో పేరు చూసుకోవడం తెలియని వారిని ఉద్దేశించి కేంద్ర ఎన్నికల సంఘం వార్డు సభల నిర్వహణకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది. అయితే సమావేశంలో పాల్గొన్న అధికారులు ఓటర్లతో మీ పేర్లు మేము చదవలేం, జాబితాలో మీ పేరును మీరే చూసుకోండని సమాధానమిచ్చారు. ఈ సమస్యకు అసలు కారణం 20 పోలింగ్? కేంద్రాలకు ఒకేచోట సమావేశం నిర్వహించటమేనని అంటున్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పలుచోట్ల వలస కార్మికుల ఓట్లను ఏఎస్?డీడీ జాబితా కింద తొలగించారు. వాటికి సంబంధించిన వివరాలను ఈ సమావేశంలో వెల్లడించారు. ఇక గ్రేటర్? హైదరాబాద్?లోని జూబ్లీహిల్స్? నియోజకవర్గంలో ఓ వార్డు సభలో సమస్యలు ఎదురయ్యాయి. సుమారు 80 మంది ఓటర్లకు అన్?-మ్యాపింగ్? కింద నోటీసులు వచ్చాయి. 'మేము ఎస్?ఐఆర్?-2002 వివరాలనే అందులో నమోదు చేశాం. యాప్?లో సరిగా అప్?లోడ్? చేయకపోవడం వల్లే మాకు నోటీసులు అందాయి' అని బాధితులు మొర పెట్టుకుంటున్నారు.

### పాతబస్తీలో మరీ దారుణం

గ్రేటర్ హైదరాబాద్‌లోని మూడు జిల్లాల్లో 10 వేల కేంద్రాలు ఉన్నాయి. కానీ 500 ప్రాంతాల్లోనే సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాలు కూడా రెండు, మూడు గంటలు మాత్రమే కొనసాగాయి. ఓటర్లకు ఫారాలు సరిగ్గా పంపిణీ చేయకుండా శుక్ర, శనివారాల నుంచి నోటీసులపై విచారణ ప్రారంభిస్తుండటం అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోంది. హైదరాబాద్?లోని పాత బస్తీలో మాత్రం మరీ దారుణ పరిస్థితి ఏర్పడింది. అక్కడ నోటీసుల పంపిణీ



మూడంకెలకు మించలేదు.

ఈఆర్వోకు చూపించాల్సిన 12 ధ్రువపత్రాలు ఇవే : ఒకవేళ మీకు సర్? నోటీసులు వచ్చినట్లయితే ధ్రువీకరణ కోసం కింది 12 పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని చూపించాలి.

1) 01-07-1987 ముందు ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, ఎల్ఐసీ, స్థానిక సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రాలు
2) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూ ఉద్యోగులు లేదా పెన్షనర్లకు జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా పెన్షన్ చెల్లింపు ఉత్తర్వులు(పీపీవో)
3) విదేశాంగ శాఖ జారీ చేసిన పాస్‌పోర్టు
4) ప్రభుత్వం నిర్దేశించిన అధికారితో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్
5) అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం
6) క్యాస్ట్ సర్టిఫికెట్
7) గుర్తింపు పొందిన బోర్డులు, విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్ (ఎస్?ఎస్?సీ) లేదా ఇతర విద్యార్హత పత్రాలు
8) సంబంధిత అధికారి జారీ చేసిన శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం
9) రాష్ట్ర ప్రభుత్వం లేదా స్థానిక సంస్థలు జారీ చేసిన కుటుంబ రిజిస్టర్ పత్రం
10) ఆధార్ కార్డు (కమిషన్ నిర్దేశించిన నిబంధనలు వర్తిస్తాయి)
11) ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా భూమి, ఇంటి కేటాయింపు ధ్రువీకరణ పత్రం
12) జాతీయ పౌర పట్టిక (ఎన్ఆర్‌సీ) (ఎక్కడైనా అమలులో ఉంటే)

# కమలం పార్టీకి పొలిటికల్ స్పేస్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం విచిత్రమైన వాతావరణం నెలకొంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్‌కు అధికారమిచ్చారు. అయితే, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ఎదుర్కొంటున్న సవాళ్లు, అంతర్గత విభేదాలు, పరిపాలనాపరమైన ఇబ్బందులతో ప్రజల్లో కొంత అసంతృప్తి మొదలవుతోంది. ఇటు బిఆర్ఎస్ ప్రాభవం కోల్పోతుండటం, అటు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుండటంతో.. కమలం పార్టీకి స్పష్టమైన పొలిటికల్ స్పేస్ లభించింది. కానీ, ఈ సువర్ణ అవకాశాన్ని ఓటు బ్యాంకుగా మార్చుకోవడంలో తెలంగాణ బీజేపీ తీవ్రంగా తడబడుతోంది .మీరు కేసీఆర్ పదేళ్ల పాలన చూశారు, కాంగ్రెస్ మార్పు పాలననూ చూస్తున్నారు.. ఒక్కసారి కమలానికి అవకాశం ఇవ్వండి అనే బలమైన నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బీజేపీ విఫలమవుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ స్థానాలు గెలుచుకుని సత్తా చాటినప్పటికీ, ఆ ఉత్సాహాన్ని రాష్ట్ర స్థాయి అధికారం దిశగా మళ్లించే సమిష్టి వ్యూహం క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. కేవలం ఢిల్లీ పెద్దల ఇమేజ్, మోదీ చరిష్మాపైనే ఆధారపడటం తప్ప.. స్థానిక నాయకత్వం ప్రజల్లో బలమైన విశ్వాసాన్ని నింపలేకపోతోంది. కేవలం ప్రత్యర్థి పార్టీల వైఫల్యాలను ఎత్తిచూపడం మాత్రమే సరిపోదు. తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే ప్రణాళికను దాన్ని నడిపించే ఒక ఫేస్ ను చూపిస్తేనే ప్రజలు జాతీయ పార్టీలకు ప్రాంతీయ స్థాయిలో ఓటేస్తారని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ బీజేపీకి ఉన్న ప్రధాన లోపం.. స్పష్టమైన సీఎం ఫేస్ లేదా తిరుగులేని ఒకరిద్దరు బలమైన నాయకులు లేకపోవడం . గతంలో బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అగ్రెసివ్ హిందూత్వ, నిరసనలతో కేడర్‌లో పీక్ లెవెల్ జోష్ ఉండేది. ఆ తర్వాత జి. కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్ వంటి అగ్రనేతలు ఉన్నప్పటికీ.. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా గ్రూపు రాజకీయాలు



సాగుతున్నాయనే భావన ప్రజల్లోకి వెళ్తోంది. నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల అధికార కాంగ్రెస్‌పై లేదా ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై ఒక్కటిగా దాడి చేయలేకపోతున్నారు.పశ్చిమ బెంగాల్‌లోని దీదీ కోటను బద్దలు కొట్టడానికి బీజేపీ ఎలాగైతే అగ్రెసివ్ కేడర్ పాలిటిక్స్ చేసిందో, తెలంగాణలోనూ అలాంటి బెంగాల్ తరహా పోరాట వ్యూహం అవసరమనేది పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయం. అక్కడ కమలం పార్టీ ప్రతీ పంచాయతీ, ప్రతీ వార్డు స్థాయి వరకు వెళ్లి కేడర్‌ను నిర్మించి, అధికార పార్టీ దాష్టీకాలను ధైర్యంగా ఎదుర్కొంది. కానీ తెలంగాణలో ప్రెస్ మీట్లు, కరపత్రాల పంపిణీ, ఢిల్లీ పర్యటనలకే పరిమితమవుతున్నారు తప్ప.. ప్రజల తరఫున సుదీర్ఘకాలం పాటు రోడ్డెక్కి పోరాడే పాదయాత్రలు, ధర్నాలు కరువయ్యాయి. బీజేపీ పై సామాన్య ప్రజల్లో ఉన్న మరో అనుమానం.. బీఆర్ఎస్ - బీజేపీ ఒకటేనా? అనే పాత ప్రచారం. ఈ నెగెటివ్ ఇంప్రెషన్‌ను పూర్తిస్థాయిలో తుడిచిపెట్టేలా బీజేపీ గ్రౌండ్ లెవెల్‌లో నమ్మకాన్ని కలిగించలేకపోయింది.తెలంగాణలో బీజేపీకి అధికారం దక్కాలంటే తక్షణమే కొన్ని విప్లవాత్మక మార్పులు అవసరం. పార్టీలోని గ్రూపు తత్వాలకు స్వస్తి చెప్పి, ఒక సమర్థవంతమైన, మాస్ ఇమేజ్ ఉన్న నాయకుడిని ముందు పెట్టి నడిపించాలి. ప్రజల నిత్య జీవిత సమస్యలైన రుణమాఫీ, ఉపాధి, రైతు భరోసా, మౌలిక వసతులపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ నిరంతరం ప్రజల్లో ఉండేలా కార్యాచరణ రూపొందించుకోవాలి. ఈ అవకాశాన్ని వదులుకుంటే మళ్లీ కోలుకోవడం తెలంగాణ బీజేపీకి సాధ్యం కాకపోవచ్చు=

# బీజేపీవైపు మూడ్ ఆఫ్ ది నేషన్...

**హైదరాబాద్ :** వాస్తవానికి ఇప్పట్లో కేంద్రస్థాయిలో ఎన్నికలు జరిగే అవకాశం లేదు. ఎందుకంటే సంకీర్ణ ప్రభుత్వం అయినప్పటికీ.. భాగస్వామ్య పార్టీలతో ఎటువంటి లుకలుకలు లేకుండా చూసుకుంటున్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. టీడిపి తో.. అటు నితీష్ కుమార్ పార్టీతో.. ఏకకాలంలో ఉభయ కుశలోపరి అనే పాత్రను నరేంద్ర మోడీ పోషిస్తున్నారు.ఇటీవల కాలంలో నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ పురుడు పోసుకుంది. ఏకంగా జంతర్ మంతర్ వద్ద ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఇవి కాస్త సంచలనంగా మారాయి. ఒకరకంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చింది. అంతేకాదు జెన్ జెడ్ ను సంతృప్తి పరచడానికి నరేంద్ర మోడీ ఏకంగా ఇన్ స్టా గ్రామ్ లో వీడియోలు చేయాల్సి వస్తోంది. ఈ పరిణామాలు కేంద్రంలో బిజెపి స్థాయిని తగ్గిస్తున్నాయా.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందా. కాక్రోచ్ జనతా పార్టీ సంచలనం సృష్టిస్తుందా.. ఇలా అనేక అంశాల ఆధారంగా మూడ్ ఆఫ్ దినేషన్ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఆసక్తికరమైన ఫలితాలు వెల్లడయ్యాయి.ఇప్పటికిప్పుడు దేశవ్యాప్తంగా ఎన్నికల జరిగితే బిజెపి మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. ఎన్డీఏ కూటమి



ఏకంగా 326 సీట్లతో అధికారంలోకి వస్తుందని తెలుస్తోంది. మరోవైపు ఇండియా కూటమికి 185 సీట్లు లభిస్తాయని సమాచారం. ధరల స్థాయి పెరగడం.. నిరుద్యోగం.. ఇంకా అనేక సమస్యలు దేశంలో ఉన్నాయి. అయినప్పటికీ జెన్ జెడ్.. మిగతా వర్గాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయి. ఆయన ఆధ్వర్యంలోనే దేశం బలోపేతం అవుతుందని భావిస్తున్నాయి.ఈ సర్వేలో అనేక ప్రశ్నలను సంధించారు. ప్రధానంగా పరీక్షల నిర్వహణకు సంబంధించి 67 శాతం మంది అసంతృప్తిని వ్యక్తం చేశారు. వ్యవస్థ మీద నమ్మకం లేదని కుండబద్దలు కొట్టారు. మిగతా 14 శాతం మంది పరీక్షలు నిష్పక్షపాతంగా జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని 17 శాతం మంది అభిప్రాయపడ్డారు. ఎన్నికలలో రిగ్గింగ్.. అవినీతిని అరికట్టే విషయంలో కేంద్రం విఫలమవుతుందని మెజారిటీ యువత అభిప్రాయపడ్డారు. గతంలో ఈ సంఖ్య కొంత మాత్రమే ఉండగా.. ఇప్పుడు చాలామంది యువత జవాబుదారితనాన్ని కోరుకుంటుండడం విశేషం. మరోవైపు ఇటీవల నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం మీద ఆందోళనలు నిర్వహించిన కాక్రోచ్ జనతా పార్టీకి ఓటు వేస్తారని ప్రశ్నిస్తే.. చాలామంది వేయబోమని చెప్పారు. అది కేవలం ప్రశ్నించే గొంతు లాగా మాత్రమే ఉండాలని స్పష్టం చేశా

## రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా గట్టిగా వాదించండి

-మొదటిపేజీ తరువాయి

ఈనెల 26న జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డులో ప్రభుత్వం తమ అభ్యంతరాలను వివరించింది. ఈఎన్సీ జనరల్ రమేశ్‌బాబు 2027 ఆగస్టు వరకు తాగునీటి అవసరాల కోసం 112 టీఎంసీల నీటిని కేటాయించాలని బోర్డును కోరారు. ఈ మేరకు శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో అవసరమైన నీటి నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ కోరింది. అలాగే తాగునీటి అవసరాల కోసం తమకు 47 టీఎంసీలు కేటాయించలన్న ఏపీ ప్రతిపాదనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే వాయిదా పడింది. తదుపరి సెప్టెంబర్ నాలుగున జరిగే తదుపరి సమావేశంలోనూ తెలంగాణ ప్రభుత్వ ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని అధికారులను ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం. ఎల్?నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాపాతం లోటును దృష్టిలో ఉంచుకొని తాగునీటి విషయంలో రాజీ పడకుండా ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

### ప్రజ్ఞానందకు అభినందనలు తెలిపిన సీఎం

అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో జరిగిన గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌ను సొంతం చేసుకుని.. చరిత్ర సృష్టించిన భారత చెస్ గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానందకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై భారత ఖ్యాతిని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పిన ప్రజ్ఞానంద విజయం ప్రతి పౌరుడు గర్వించదగ్గ విషయమని సీఎం పేర్కొన్నారు. ప్రజ్ఞానంద విజయం క్రీడాకారులకు, యువతీ యువకులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో ప్రజ్ఞానంద మరెన్నో అద్భుతమైన విజయాలు సాధించి, దేశానికి కీర్తి తీసుకురావాలని సీఎం ఆకాంక్షించారు.

## లక్కీడ్రాతోనే క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

-మొదటిపేజీ తరువాయి

తాకట్టు పెట్టుకునేందుకు సైతం అనుమతి ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా లక్కీ డ్రాతోనే ఇళ్లను కేటాయిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

### 4 నియోజకవర్గాల్లో ఎంపిక

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సందర్భంగా మొదటి విడతలో 7,380 ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఇల్లు నిర్మించి ఇస్తున్నామని అన్నారు. ఒక్కో ఇందిరమ్మ ఇల్లు విలువ రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షలు ఉంటుందని చెప్పారు. నాంపల్లి, రాజేంద్రనగర్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

### 4 రోజుల పాటు లక్కీ డ్రా

మొదటి దఫాలో 7,340 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం అర్హులకు అందించనుంది. ఆయా నియోజకవర్గాల్లో 4 రోజుల పాటు లక్కీ డ్రా నిర్వహణ ఉండనుంది. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి. 19 వేల ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. ఇళ్లు దక్కని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ తెలిపారు.

"క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకామనీ) ప్రాంతంలో లక్ష ఇళ్లను మంజూరు చేశాం. ప్రతి నియోజకవర్గంలో మొదటి విడతలో భాగంగా సుమారు 500ల చొప్పున ఇళ్లు వస్తున్నాయి. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు కూడా ఫైనల్? చేశాం. ఎవరైతే లాటరీలో ఈరోజు ఇళ్లు పొందుతున్న ఆడబిడ్డలున్నారో వారికి సంవత్సరంలోపే ఇంటిని అద్భుతంగా కట్టి ఆ ఇళ్లను ఆ ఆడబిడ్డ పేరు మీద రిజిస్ట్రేషన్ చేస్తాం. రిజిస్ట్రేషన్?కు కూడా ఎలాంటి ఛార్జీలు ఉండవు. పదేళ్ల తర్వాత వారు ఆ ఇంటిని అమ్ముకునేందుకు వెసులుబాటు ఉంటుంది. మరో నాలుగు నియోజకవర్గాల్లో కూడా స్థలాలను గుర్తించాం. టెండర్ల ప్రక్రియ చేపట్టబోతున్నాం. అక్కడ కూడా వారికి ఇళ్లను నిర్మించి ఇస్తాం"

### లాటరీ తీసిన బాలుడి కుటుంబానికే ఇల్లు

ఇందిరమ్మ ఇళ్లకు లక్కీ డ్రా లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవుపల్లి పరిధికి సంబంధించి ఓ బాలుడితో మంత్రి పొంగులేటి టోకెన్? తీయించారు. అయితే అందులో ఆ బాలుడి తల్లి పేరే (జరపుల లక్ష్మి) వచ్చింది. ఈ సన్నివేశం అందరినీ ఆనందానికి గురిచేసింది. ఇలాంటి సందర్భాలు చాల అరుదుగా జరుగుతుంటాయి. చిన్న పిల్లలు దేవుళ్లతో సమానమని, స్వచ్ఛమైన మనసున్నవారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్వీట్ చేశారు. దేవుడి ఆశీర్వాదం, ప్రభుత్వ సహకారంతో వారి కల నేరవేరుతున్నందున ఆ కుటుంబం సొంతింటిలో జీవితాంతం చల్లగా బ్రతకాలని ఆ ఆడబిడ్డను మనసారా ఆశీర్వదించానంటూ సోషల్? మీడియాలో పోస్ట్? చేశారు.

## రేవంత్ రెడ్డికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది



-మొదటిపేజీ తరువాయి

పండుగ వాతావరణంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయను. నేను అందరికీ సోదరినే. సీఎం రేవంత్ రెడ్డికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఇవ్వాలని, ఆడబిడ్డల ఆశీర్వాదాలు రేవంత్ రెడ్డికి ఎప్పుడూ ఉండాలని దేవుడిని కోరుకున్నా' అని తెలిపారు.

"రాఖీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను. సీఎం రేవంత్ రెడ్డికి ఆడపడుచులందరి దీవెనలు ఉంటాయి. వారు సుపరిపాలన అందించాలని, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు వారికి శక్తియుక్తులు భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. సీఎం రేవంత్ ఆశీస్సులు ఆడపడుచులందరిపై ఉండాలని కోరుతున్నా"

### పరకాల వివాదం తర్వాత తొలిసారి

పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. పీసీసీ క్రమశిక్షణా కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీస్ ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలిని అవుతానని సురేఖ సమాధానం ఇచ్చారు. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతోనే పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీఎం నివాసానికి కొండా సురేఖ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

మరోవైపు ప్రతి ఏడాది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టడం సంతోషంగా ఉందని మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులతో పాటు మహిళా కమిషన్ చైర్?పర్సన్ గద్వాల విజయలక్ష్మి, సభ్యులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, బ్రహ్మకుమారీస్, కాంగ్రెస్ మహిళా నాయకులు, మలక్?పేటలోని గవర్నమెంట్ హైస్కూల్ ఫర్ ది బ్లైండ్ గర్ల్స్ విద్యార్థినిలు రాఖీ కట్టారు. "రాష్ట్రంలో, దేశ విదేశాల్లో ఉన్న అక్కాచెల్లెళ్లందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు. గత 12 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతి ఏటా రాఖీ కడుతున్నాను. ఓ ఆదివాసి బిడ్డగా ఉన్న నన్ను మంత్రిగా ఈ స్థాయికి తీసుకురావడంలో ఆయన కృషి, మద్దతు ఎంతో ఉంది. ప్రతి సంవత్సరం మొదటగా ములుగు నియోజకవర్గంలో రాఖీ పౌర్ణమి జరుపుకొంటాం. సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నా. అక్కా అని అభిమానంతో వచ్చే ప్రతి ఒక్కరికి రాఖీ కడుతూ ఉంటాను. ప్రజా సేవకే ఈ జీవితం అంకితం చేస్తూ మరింత ముందుకు వెళ్తామని తెలియజేస్తున్నా"- సీతక్క, మంత్రి

# నేడు జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి(VHPS)

సికె.న్యూస్.ప్రతినిధి.ఆదిలాబాద్

19 ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

సంక్షేమ, ఆర్థిక, సమానత్వ, రాజకీయ రంగాలలో వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు..

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ కూడలిలో.. వికలాంగుల హక్కుల పోరాట సమితి 19 వ ఆవిర్భవ వేడుకలను ఎవూరా జిల్లా అధ్యక్షులు కళ్లపల్లి ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ పాల్గొని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముందుగా వికలాంగులకు 19వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేస్తూ..

ఎమ్మార్పీఎస్ మరియు విహెచ్పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు 2007 ఆగస్టు 28న వికలాంగుల హక్కుల పోరాట సమితి అనే సంఘాన్ని స్థాపించడం జరిగింది.. మానవతావాది ప్రపంచ శాంతి మూర్తి మదర్ థెరీసా ను ఆదర్శంగా తీసుకొని.. వికలాంగుల సంక్షేమం సమస్యల కోసం పోరాటం ద్వారా ఆనాడు కేవలం 200 వందల పెన్షన్ నుంచి 1500 వందల వరకు నేడు 4000 పెన్షన్లు ఈ దేశంలో ఏ రాష్ట్రంలో ఈ స్థాయిలో ఇవ్వని విధంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్నాయి అంటే అది పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు అనేక విధాలుగా ప్రభుత్వాలపైన పోరాటాలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు అమర నిరాహార దీక్షలు ఇలా అనేక విధాలుగా ఒత్తిడి పెంచి సాధించడం జరిగింది,

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేయూత ద్వారా 4000 నుండి 6000 పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టడం జరిగింది నేటికీ అది అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదని తక్షణమే



పెంచుతామన్న పెన్షన్లను పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి గారికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాము..

నేటికీ సమాజంలో నిరాదరణ వివక్ష ఈసడింపులతో అవమానాలు పడుతున్న వికలాంగుల సమాజానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎల్లప్పుడూ అండగా ఉంటూ.. రాబోవు రోజుల్లో సంక్షేమం, ఆర్థిక, సమానత్వ, రాజకీయ రంగాలలో వికలాంగుల హక్కుల వాటాల మరియు వారి సమస్యల కోసం ఎమ్మార్పీఎస్ వారి పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటూ ముందు వరుసలో ఉంటూ సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా కోరుతున్నాం.. వీహెచ్పీఎస్ సీనియర్ నాయకులు సోన్ కాంబ్లే దేవిదాస్, జిల్లా ఉపాధ్యక్షులు జామ్లే నాందేవ్ జిల్లా ఇన్చార్జి కోళ్ల ప్రమోద్, టౌన్ ఇన్చార్జి విలాస్ షేక్ మొయినుద్దీన్ చిక్కల్వార్ కిషోర్ బాక్లే మహేందర్ మహేందర్ షేక్ షబ్బీర్, ఆశాతాయి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల ఆప్యాయతకు ప్రతీక రక్షాబంధన్

**గాంధీనగర్ లో తమ్ములకు రాఖీ కడుతున్న అక్క చెల్లెలు**



నల్గొండ జిల్లా సీకే జిల్లా ప్రతినిధి :అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను శుక్రవారం మిర్యాలగూడ గాంధీనగర్ 35 వార్డు లో ఘనంగా జరుపుకున్నారు రాఖీ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. రక్షాబంధన్ సందర్భంగా సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీలు కట్టి వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శ్రేయస్సు కోసం ప్రార్థించారు. రాఖీ కట్టించుకున్న సోదరులు తమ సోదరీమణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పరస్పరం స్వీట్లు తినిపించుకుని బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.రాఖీ పండుగ కేవలం ఒక దారం కట్టే సంప్రదాయం మాత్రమే కాకుండా, ప్రేమ, నమ్మకం, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఈ పర్వదినాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు.

## రాఖీ పండుగ సందర్భంగా ఆడే గజేందర్ గారికి రాఖీ కట్టిన సోదరి



నేడు రక్షాబంధన్ పండుగ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారిని ఆయన సోదరి ఆప్యాయంగా రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకున్నారు. సోదరి రాఖీ కట్టి గజేందర్ గారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు

రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి కుటుంబంలో ఈ బంధం మరింత బలపడాలని ఆడే గజేందర్ అన్నారు. సోదరి ప్రేమతో కట్టిన రాఖీ తనకు ఎంతో ప్రత్యేకమని తెలిపారు

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు రాఖీ కట్టిన తన సోదరీమణులు

**తోబుట్టువులతో రాఖీ పండుగ జరుపుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



రాఖీ పండుగ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన తోబుట్టువులతో కలిసి శుక్రవారం ఉదయం రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోదరీమణులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు రాఖీ కట్టి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తోబుట్టువుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ సందర్భంగా ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరుకున్నారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ఆడపడుచులందరికీ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మహాత్మా గాంధీ గారి మరియు ఇందిరమ్మ కల గ్రామ్ స్వరాజ్ గరీబీ హటావ్ కల నేరవేరుస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం.



సికె.. న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

కోలం గూడాలో 73 ప్రాఇ+ మోడల్ ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్

గుడిహత్నూర్, ఆగస్టు 28: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినప్రాఇ+ మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ శుక్రవారం పరిశీలించారు.

గుడిహత్నూర్ మండలం మచ్చాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కోలం గూడా గ్రామంలో 73 ప్రాఇ+ మోడల్ ఇందిరమ్మ ఇళ్లను డా. నరేష్ జాదవ్ పరిశీలించారు. గ్రామంలోని ప్రతి వీధిలో తిరుగుతూ ఒక్కో ఇంటిని స్వయంగా పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం సంబంధిత ఏఈ, అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో కూడా మాట్లాడి పనుల్లో జాప్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమయంలో నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు.

అలాగే కోలం గూడా గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

గ్రామస్తుల సమస్యలను తెలుసుకునేందుకు డా. నరేష్ జాదవ్ స్వయంగా ఇంటింటికీ వెళ్లి వారితో మాట్లాడటం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మన సాంప్రదాయ సంస్కృతి ప్రతిబింబించేలా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన కోలం గూడా గ్రామ ఆడపడుచులు రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా తమ గ్రామానికి వచ్చిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారికి కోలం గూడా గ్రామానికి చెందిన ఆడపడుచులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఆప్యాయంగా పలకరించి, రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ**

"తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, గిరిజనులు, ముఖ్యంగా అత్యంత వెనుకబడిన గిరిజన కుటుంబాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ప్రాఇ+ కుటుంబాలకు మోడల్ ఇందిరమ్మ ఇళ్లను అందించడం ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. కోలం గూడాలో మంజూరైన 73 ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడానికి కృషి చేస్తాం.

గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు తదితర మౌలిక వసతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడమే మా లక్ష్యం. రక్షాబంధన్ సందర్భంగా కోలం గూడా ఆడపడుచులు చూపిన ఆప్యాయత, అభిమానాన్ని ఎప్పటికీ మరువలేను" అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు ,డీసీసీ జనరల్ సెక్రటరీ కరుణాకర్ గారు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వాగ్మారె విశ్వాంబర్ ,గుడిహత్నూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అంకత్ రవి గారు, కొలారి మాజీ సర్పంచ్ బాలాజీ పటేల్ ,గురుజా మాజీ ఎంపీటీసీ జైరాం కారాడ్ బహ్మానంద్ , గణేష్ గౌడ్ గారు, ఆడే జైపాల్ , రాథోడ్ రమేష్, శ్రీధర్, ముండే రవీంద్ర నాథ్, దుబ్బాక నరేష్,రహీం, విష్ణు, రాజు, సత్యనారాయణ, దేవ్ రావు, నారాయణ, సురేష్, మడవి నరేష్, ఆత్రం జంగు, మడావి జంగు, ఆత్రం ఆనంద్ రావు, సీడం అయ్యు, టేకం అయ్యు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిర్ విద్యార్థులతో రాఖీ పండుగ జరుపుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



సికె. న్యూస్ బోత్:రాఖీ పండుగ సందర్భంగా నెరడిగొండ మండల కేంద్రంలోని శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కడుతూ మీరు మాకు రక్ష, మేము మీకు రక్ష, మనమందరం దేశానికి రక్ష అంటూ చిన్నారి చెప్పిన మాటకు ఎమ్మెల్యే సంబురపడ్డారు. నియోజకవర్గ అన్నగా మీరు మరిన్ని సేవలు అందిస్తూ రానున్న రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని చిన్నారులు కోరారు.

# ప్రజల సమస్యలను గరిష్టంగా వారం రోజుల్లో పరిష్కరించాలి

**వాట్సాప్, మెయిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించాలి: మంత్రి జూపల్లి కృష్ణారావు**

సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా

పానగల్: సాంకేతికత అందుబాటులోకి వచ్చిన ప్రస్తుత కాలంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పదేపదే తిరగాల్సిన అవసరం లేదని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రజలు రాతపూర్వకంగా తమ సమస్యలను సంబంధిత అధికారులకు వాట్సాప్ లేదా మెయిల్ ద్వారా పంపిస్తే వెంటనే స్పందించి, గరిష్టంగా వారం రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

శుక్రవారం పానగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పానగల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో గత రెండున్నరేళ్లుగా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు సమర్పించిన ఫిర్యాదులు, పరిష్కరించిన సమస్యలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు తమ రోజువారీ పనులను వదిలి నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నారు. అధికారుల పనితీరులో మార్పు రావాలని, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను రెండు, మూడు రోజుల్లోనే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజలు తమ సమస్యలను రాతపూర్వకంగా తెలియజేసి, చిరునామా, ఫోన్ నంబర్ వివరాలతో సంబంధిత శాఖ అధికారులకు వాట్సాప్ లేదా మెయిల్ ద్వారా పంపించుకోవచ్చని మంత్రి సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్డీఓ, తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారుల సమక్షంలో పెండింగ్ ఫిర్యాదులను మంత్రి ఒక్కొక్కటిగా సమీక్షించారు. పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలను సూచించి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించిన మంత్రి.. భూ సమస్యలకు సంబంధించి ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను పరిశీలించి, పెండింగ్‌కు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్లపై సమీక్షలో, కొల్లాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ఇళ్లు మంజూరైనప్పటికీ ఆర్థిక స్థోమత లేక నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి సమీక్షా సమావేశం నాటికి అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించి ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు నాలుగో విడత నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు.

అలాగే విద్యుత్ శాఖతో పాటు ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలను కూడా మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ సమస్యలను రాతపూర్వకంగా మంత్రికి అందజేశారు.

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు మండల స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డీఆర్ఓ తిరుపతయ్య, తహసీల్దార్ కార్తిక్, ఎంపీడీఓ గోవిందరావు, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, పానగల్ సర్పంచ్ నాగలక్ష్మి, జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ప్రతి తండా అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా :గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ప్రతి తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు.

శుక్రవారం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని గిరిజనులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

నియోజకవర్గంలోని ప్రతి తండాలో ఇల్లు లేని అర్హులైన గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 32 తండా గ్రామపంచాయతీల్లో సేవాలాల్ మహారాజ్ ఆలయాల నిర్మాణానికి, ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

ప్రతి తండాకు మెరుగైన రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పిస్తామని, గిరిజన రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు "శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ ప్రాజెక్ట్"గా నామకరణం చేయిస్తున్నట్లు వెల్లడించారు.

పోడు భూముల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, అవసరమైన తండాల్లో హెల్త్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే గ్రామాల అభివృద్ధికి పనిచేసిన పాత, కొత్త సర్పంచుల పెండింగ్ బిల్లుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.2,000 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల కోసం 24 గంటలు పనిచేస్తూ ప్రతి గ్రామం, ప్రతి తండా అభివృద్ధి చెందే వరకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజన పెద్దలు, యువత, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆయా , టీచర్ పోస్టులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

**మిర్యాలగూడ సిడిపిఓ వేణుగోపాలరావు**



నల్గొండ జిల్లా సీకే న్యూస్ జిల్లా ప్రతినిధి:మిర్యాలగూడ మండలం , మరియు అర్బన్ పరిధిలోని టీచర్లు మరియు ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు చేసుకున్న అర్హత గల అభ్యర్థులకు తేదీ 5-9-2026 న మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించబడును అర్హత గల అభ్యర్థులకు ఇంటర్వ్యూ కాల్ లెటర్ జారీ చేయడమైనది. మిర్యాలగూడ సిడిపిఓ వేణుగోపాలరావు ఓ ప్రకటనలో తెలిపారు .మిర్యాలగూడ మండల పరిధిలోని టీచర్లు అభ్యర్థులు ఉదయం 11 గంటలకు హాజరు కావలెను మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని అర్హత గల అభ్యర్థులు ఉదయం 9 గంటలకు మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో హాజరు కాగలరు అదేవిధంగా ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థులకు 5-9-2026 న మధ్యాహ్నం 2 గంటలకు మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో హాజరు కాగలరు అభ్యర్థులు తమ వెంట ఒరిజినల్ సర్టిఫికెట్ తో హాజరు కాగలరు

## బి.యస్.కేశవ్ గారికీ,కౌన్సిలర్లకు రాఖీ కట్టిన మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని రాఖీ పౌర్ణమి సందర్బంగా మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు బి.యస్.కేశవ్ కీ,మున్సిపల్ కౌన్సిలర్లకు వారి స్వగృహంలో నందు రాఖీ కట్టి స్వీట్లు తినిపించి తమ ప్రేమను తెలియజేస్తూ రక్షబంధన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో :- మున్సిపల్ కౌన్సిలర్లు కమ్మరి సునీత మంజులరాణి,లత,గోపాల్,నరసింహమోహన్ యాదవ్, చిత్తర్ కిరణ్ కమ్మరిరాము రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బజరత్నూర్ ఇచ్చోడ మండలల సమితి AIYF రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయండి



సికే న్యూస్ ఇచ్చోడ

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేస్రం భాస్కర్

దేశాన్ని పాలించే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, ప్రతి కుటుంబానికి అందుబాటు వైద్యం, రైతుకు గిట్టుబాటు ధర, కార్మికుడికి గౌరవప్రదమైన జీవనం, మహిళలకు భద్రత, ప్రజాస్వామ్య హక్కులకు రక్షణ కల్పించడమని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి మేస్రం భాస్కర్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో వచ్చే నెల సెప్టెంబర్ 8,9,10 తేదీల్లో జరగనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభల గోడ పత్రాలు బజార్హత్నూర్ ఇచ్చోడ మండల కేంద్రంలలో విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ కార్యదర్శి మేస్రం భాస్కర్. మాట్లాడుతూ దేశ అభివృద్ధి అంటే కొద్దిమంది సంపద పెరగడం కాదని, ప్రజలందరికీ సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, లౌకికత, రాజ్యాంగ విలువలు, శాస్త్రీయ దృక్పథం బలపడటమే నిజమైన అభివృద్ధి అని వారు ఉద్ఘటించారు. ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ప్రభుత్వ రంగాన్ని కాపాడడం, ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయలని , ఆదిలాబాద్ జిల్లా లో యూనివర్సిటీ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, పెందూర్ ప్రకాష్, నాయకులు సాయి తేజ, హేమ, సురేఖ, సుజాత, లావణ్య ఉత్తం, శంకర్, ప్రవీణ్,రమేష్, తదితరులు పాల్గొన్నారు,

## తమ్మునికి అక్కాచెల్లె ఆప్యాయతకు ప్రతీక రక్షాబంధన్

- మహబూబాబాద్ గురుకులాల్లో తమ్మునికి రాఖీ కడుతున్న అక్క చెల్లెలు




మహబూబాబాద్ జిల్లా సికె న్యూస్ ఆగష్టు 28 జిల్లా ప్రతినిధి :దుర్గం మురళి అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను శుక్రవారం కోమట్లగూడెం నేతకాని కాలనీలో 2 వాడ్డు లో ఘనంగా జరుపుకున్నారు రాఖి పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. రక్షాబంధన్ సందర్భంగా సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీలు కట్టి వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శ్రేయస్సు కోసం ప్రార్థించారు.రాఖీ కట్టించుకున్న సోదరులు తమ సోదరీమణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పరస్పరం స్వీట్లు తినిపించుకుని బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.రాఖీ పండుగ కేవలం ఒక దారం కట్టే సంప్రదాయం మాత్రమే కాకుండా, ప్రేమ, నమ్మకం, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఈ పర్వదినాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు.

## బి.యస్.కేశవ్ గారికీ,కౌన్సిలర్లకు రాఖీ కట్టిన మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని రాఖీ పౌర్ణమి సందర్బంగా మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు బి.యస్.కేశవ్ కీ,మున్సిపల్ కౌన్సిలర్లకు వారి స్వగృహంలో నందు రాఖీ కట్టి స్వీట్లు తినిపించి తమ ప్రేమను తెలియజేస్తూ రక్షబంధన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.


ఈ కార్యక్రమంలో :- మున్సిపల్ కౌన్సిలర్లు కమ్మరి సునీత మంజులరాణి,లత,గోపాల్,నరసింహమోహన్ యాదవ్, చిత్తర్ కిరణ్ కమ్మరిరాము రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెంజర్ల గ్రామంలో రేపు అదనపు కలెక్టర్ పర్యటన

**పాఠశాల,హెల్త్ సెంటర్,అంగన్‌వాడీ కేంద్రాలు,ప్రభుత్వ కార్యాలయాల పరిశీలనచేయన్న అదనపు కలెక్టర్**

షాద్ నగర్ నియోజకవర్గ సీ కే న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 28:రంగారెడ్డి జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ (ఎల్‌బీ) గారు శనివారం ఆగస్టు 29న ఉదయం 8:30 గంటలకు పెంజర్ల గ్రామపంచాయతీని సందర్శించనున్నారు ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రభుత్వ సంస్థలు ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించనున్నారు పర్యటనలో భాగంగా పెంజర్ల ప్రభుత్వ పాఠశాల హెల్త్ సెంటర్ అంగన్‌వాడీ కేంద్రాలుతో పాటు గ్రామంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించే అవకాశం ఉంది ఆయా శాఖల పనితీరు ప్రజలకు అందుతున్న సేవలు మౌలిక వసతులను పరిశీలించే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు అదనపు కలెక్టర్ పర్యటన నేపథ్యంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు సంబంధిత శాఖల స్థానిక అధికారులు అందుబాటులో ఉండాలని ఉన్నతాధికారులు సూచించారు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు అదనపు కలెక్టర్ పర్యటనతో పెంజర్ల గ్రామంలోని ప్రభుత్వ సంస్థల పనితీరు ప్రజా సమస్యలు అభివృద్ధి అంశాలపై అధికారుల దృష్టి సారించే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వగృహంలో రాఖీ పౌర్ణమి వేడుకలు



షాద్నగర్ నియోజకవర్గం సి.కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 28:షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్వగృహంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు మండలాలకు చెందిన మహిళా అధ్యక్షురాళ్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు నాగమణి, పిట్ట రజిత, అనసూయ, బాలమణి తదితరులు పాల్గొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాఖీ కట్టిన మహిళలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న కానుకగా రూ.50 వేల నగదుతో పాటు పట్టువస్త్రాలను అందజేశారు. మహిళల పట్ల తనకున్న ఆప్యాయతను చాటుతూ రాఖీ పౌర్ణమి వేడుకలను కుటుంబసభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పసుల బుచ్చయ్య, చేగూర్ సర్పంచ్ శ్రీశైలం, వెంకమ్మగూడ సర్పంచ్ అశోక్, వెల్జెర్ల సర్పంచ్ బాబు నాయక్, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కృష్ణ, వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్, చేగూర్ డిప్యూటీ సర్పంచ్ శివ, లింగారెడ్డిగూడ ఉప సర్పంచ్ అశోక్, అప్పారెడ్డిగూడ మాజీ ఉపసర్పంచ్ సీతారాం, జాంగారి రవి, కొత్తూరు నర్సింలు, నెహ్రూ నాయక్, భగవాన్ దాస్, జంగయ్య, మహేష్, చించోడు శ్రీధర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు..

## డాక్టర్ బెలగంటి సత్యనారాయణ రెడ్డి పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : కొంకల గ్రామం చెందిన డాక్టర్ బెలగంటి సత్యనారాయణ రెడ్డి నిన్ను హైదరాబాద్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఈరోజు కర్నూల్ జిల్లా కేంద్రంలో వారి స్వగృహం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది.

ఎమ్మెల్యే జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, జి. వేణుగోపాల్, జిల్లా సర్పంచులు సంఘ అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పో కర్ణ గ్రానైట్ పరిశ్రమలో కార్మికుడి మృతి..

- యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- ఆసుపత్రికి తరలించాలని వేడుకున్న పట్టించుకోని కంపెనీ యజమాన్యం
- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పానుగంటి పర్వతాలు డిమాండ్

షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 28

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో నందిగామ మండలంలోని పో కర్ణ గ్రానైట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడు పప్పు యాదవ్ మృతికి బాధ్యులైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని, ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. నందిగామ మండల పరిధిలోని మేకగూడా గ్రామ శివారులో ఉన్న పో కర్ణ గ్రానైట్ పరిశ్రమలో వలస కార్మికుడిగా పనిచేస్తున్న 30 ఏళ్ల పప్పు యాదవ్ ఈరోజు విధుల్లో ఉండగా ఛాతిలో తీవ్రమైన నొప్పి వచ్చిందని, తనను ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాలని యాజమాన్యాన్ని వేడుకున్నప్పటికీ వారు పట్టించుకోలేదని పర్వతాలు తెలిపారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే కార్మికుడు మృతి చెందడం పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. కార్మికుడు మృతి చెందిన తర్వాత హుటాహుటిన హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించి నామమాత్రపు చికిత్స చేయించినట్లు నాటకం ఆడుతూ, పప్పు యాదవ్ మృతిని సాధారణ మరణంగా చిత్రీకరించేందుకు కంపెనీ యాజమాన్యం ప్రయత్నించిందని పర్వతాలు విమర్శించారు. యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని, మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మృతుడి కుటుంబం తరపున కంపెనీ ఎదుట బైఠాయించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు




## పలు వివాహ వేడుకలకు హాజరైన గద్వాల ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం శాంతినగర్ పరిధిలోని జరిగిన వివాహ వేడుకలలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన జరిగినది.

ఎమ్మెల్యే వెంటనే జిల్లా సీనియర్ పటేల్ ప్రభాకర్ రెడ్డి, జి. వేణుగోపాల్, జిల్లా సర్పంచులు అధ్యక్షులు రాజశేఖర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాసు హనుమంతు నాయుడు కి రాఖీ కట్టిన తన సోదరి, సోదరీమణులు...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు గారి స్వగృహం నందు రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు కి తన సోదరి లక్ష్మి ,సోదరీమణులు రాఖీ కట్టి, రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు....
ఈ సందర్భంగా,అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రక్షా బందన్ అన్నారు. ఈ పండుగను అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు ప్రతిరూపం రక్షాబంధన్ పండుగను అని తెలిపారు....

## మండల కేంద్రంలో ఫేమస్ బేకరీ స్వీట్స్ షాప్ ప్రారంభం..

- సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి సమక్షంలో.
- కస్టమర్ కు తగ్గ ధరకు అన్ని రకాల సీట్లు లభించును .



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 28. వలిగొండ పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫేమస్ బేకరీ స్వీట్స్ షాపును శుక్రవారం స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి ప్రారంభించారు
ఈ సందర్భంగా ఓనర్ ఇబ్రహీం మీడియాతో మాట్లాడుతూ మండల ప్రజలకు బేకరీ స్వీట్స్ లో కరాచీ బిస్కెట్లు, స్వీట్లు, కేకులు వివిధ రకాలు, సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు, అనంతరం బేకరీ షాప్ యజమాని సర్పంచును శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఫేమస్ బేకరీ స్వీట్స్ షాప్ యజమాని ఇబ్రహీం మండల నాయకులు ఎక్స్ ఎంపీపీ సత్యనారాయణ జిల్లా నాయకులు బాలా చారి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లికి ప్రత్యేక ఈ రక్షాబంధన్ వేడుకలు

హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీలాహేమ్లా నాయక్



గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు
మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామానికి చెందిన గుగులోతు నీలా హేమ్లా నాయక్ ఈ రాఖీ పౌర్ణమి సందర్భంగాఅన్నా చెల్లికి ప్రత్యేక ఈ రక్షాబంధన్ వేడుకలు ప్రతి ఒక్కరూ అన్నా చెల్లి అక్కలు రక్షాబంధన్ వేడుకలు రాఖీ పౌర్ణమి ఘనంగా నిర్వహించుకోవాలని హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ అన్నారు వారి స్వగృహంలో ఈరోజు వారి చెల్లి లావూరి సంధ్యా నాగరాజు ఈ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొని వారికి ప్రత్యేకంగా రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అనుబంధానికి ప్రతీక రక్షబంధన్

బి.యస్.కేశవ్ కీ రాఖీ కట్టిన బ్రహ్మకుమారి మంజుల అక్కయి

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని రాఖీ పౌర్ణమి సందర్భంగా బ్రాహ్మకుమాతమ ప్రేమను తెలియజేస్తూ రక్షబంధన్ని సోదరీమణులు మంజుల అక్కయి బి.యస్.కేశవ్ స్వగృహంలో వారికీ రాఖీ కట్టి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పోలీస్ కాల్పులకు ప్రాణాలు వదిలిన అమరవీరులకు నివాళులు అర్పించిన...సిపిఐ వలిగొండ మండల సమితి.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 28.కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే ఈనాడు ఉచిత విద్యుత్తు అందుతుంది. -సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్
వలిగొండ మండల కేంద్రంలో విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిపిఐ మాజీ కార్యదర్శి పోలేపాక యాదయ్య...ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ
అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం విద్యుత్ టారిఫ్‌లను పెంచింది. ముఖ్యంగా వ్యవసాయ, గృహ విద్యుత్ వినియోగదారులపై పెంపు భారంగా మారుతుందని ప్రతిపక్షాలు, రైతు సంఘాలు, వామపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. విద్యుత్ రంగంలో సంస్కరణల పేరుతో తీసుకున్న చర్యలు రైతులు, పేదలు, సామాన్య వినియోగదారులపై భారం పడుతుందని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని కొనసాగించారు. ఈ తరుణంలో బషీర్‌బాగ్ లో పోలీసులు లాఠీచార్జి, టియర్‌గ్యాస్, వాటర్ కేనన్లు ఉపయోగించిన తర్వాత కాల్పులు జరపడంతో ఈ ఘటనలో ముగ్గురు ఉద్యమకారులు---బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ---మరణించారు. పలువురు గాయపడ్డారు అని అన్నారు ఆ పోరాటం స్ఫూర్తిగా తీసుకొని ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు.
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు శీలం స్వామి




ఆనాటి ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై పోరాడాలని అన్నారు.
బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ప్రజల సమస్యలు పరిష్కరించినప్పుడే ప్రజలు చైతన్యమైతారని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్, సిపిఐ మండల సమితి సభ్యులు బొడిగే సుదర్శన్, చొప్పరి వెంకటేశం, కనక బోయిన ఆంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు ఎనుగుల ఉప్పలయ్య, జక్కుల నరసయ్య, ఆదిమూలం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## చలో సెక్రటేరియట్ ముట్టడికి మాలలు తరలిరావాలి.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 27.-కూచిమల్ల నాగేష్,మాల మహానాడు మండల అధ్యక్షులు
వలిగొండ న్యూస్ వలిగొండ మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మాలలకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేయడానికి చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మాట్లాడుతూ మాలలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించేందుకు రోస్టర్ విధానాన్ని సవరించాలని జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు ఆగస్టు 31న నిర్వహించే చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి మాల విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు పెద్ద సంఖ్యలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు పుర్మ అంజయ్య, సహాయ కార్యదర్శి కట్ట సురేష్, దాసరి లింగస్వామి, రాపోలు కృష్ణ, రాపోలు మూర్తి, రామలింగం, రాపోలు రమేష్, కేతం ఇంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య కు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రాఖీ కట్టిన ఎక్స్ జెడ్పిటిసి వలిగొండ వాకిటి పద్మా అనంతరెడ్డి.

సి కే న్యూస్ వలిగొండ మండలం బాలరాజు ఆగస్టు 27. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వలిగొండ మండలం మాజీ జెడ్పిటిసి వాకిటీ పద్మా అనంతరెడ్డి ఈరోజు రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మరియు ప్రభుత్వ విప్పు బిర్ల ఐలయ్య కు బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపినారు.
ఈ కార్యక్రమంలో నరసాయిగూడెం సర్పంచ్ జ్యోతి , విజయనందు పాల్గొని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రాఖీ కట్టి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపినారు.







## రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి,ఆగస్టు 28, సికె న్యూస్ ప్రతినిధి కలెక్టరేట్ లోని వీడియో కన్ఫారెన్స్ హాల్ నందు పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ అధ్యక్షతన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించబడింది.
ఈ సమావేశంలో జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణ, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, రహదారి భద్రతా చర్యలు, స్కూల్ జోన్‌లలో భద్రత మరియు ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ వినియోగంపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు.గత రోడ్ సేఫ్టీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్ష చేపట్టారు. మల్లపల్లి, పాపిరెడ్డిపల్లి ప్రాంతాల్లో చేపట్టిన రహదారి భద్రతా పనుల గురించి సంబంధిత అధికారి గిడ్డయ్య,డిఇ వివరించారు. ఆయా ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, రోడ్ సైనేజీలు ఏర్పాటు చేయడం, రోడ్ మార్కింగ్స్ మరియు పెయింటింగ్ పనులు చేపట్టడం జరిగినట్లు తెలిపారు. పులివెందుల ముదిగుబ్బ రహదారిలో మరియు పావగడ రొద్దం రహదారి లో పలు ప్రాంతాల్లో ప్రమాదకరమైన మలుపులు ఉన్నట్లు సమావేశంలో చర్చించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఆయా ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన చోట రోడ్ అలైన్‌మెంట్ సరిచేయడం, ప్రమాదకర మలుపులను మెరుగుపరచడం, హెచ్చరిక బోర్డులు, రోడ్ మార్కింగ్స్ మరియు ఇతర భద్రతా చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడి ఆసుపత్రులకు వచ్చే కొంతమంది బాధితులు ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించకుండా చికిత్స తీసుకుని వెళ్లిపోతున్నట్లు వైద్య శాఖ అధికారులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వాస్తవ గణాంకాలు సక్రమంగా నమోదు కావడం లేదని పేర్కొన్నారు. ప్రమాదాల కారణంగా ఆసుపత్రులకు వచ్చే బాధితుల వివరాలను సరిగ్గా నమోదు చేసి, అవసరమైన సమాచారాన్ని సంబంధిత శాఖలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
జిల్లాలోని స్కూల్ జోన్‌లలో రహదారి భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

## రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత



మధిర ఆగస్టు 28(సికె న్యూస్)ప్రతినిధి.మధిర లో జిల్లా కాంగ్రెస్ నేత వేమీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి రాఖి కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్
ఈ సందర్భంగా రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తమ ఇంటికి వచ్చినమున్సిపల్ చైర్మన్ సామినేని సుజాతకు ఆత్మీయ స్వాగతం పలికిన వేమిరెడ్డి కుటుంబ సభ్యులు
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేమిరెడ్డి లక్ష్మి తులసి, కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం , కరివేద సుధాకర్, సూర్యదేవర కోటేశ్వరరావు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల



మధిర ఆగస్టు 28 (సికె న్యూస్)ప్రతినిధి.మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన కొనకంచి ఫ్రాన్సిస్--మరియమ్మల కుమారుడు ప్రశాంత్ వివాహం తుళ్లూరు మండలానికి చెందిన ఈదులమూడి నాగరాజు ఏసుపాదం కుమార్తె ప్రసన్నతో సిరిపురం గ్రామంలోని ఆర్సీఎం చర్చిలో శుక్రవారం నాడు జరగగా ఈ వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఖమ్మం జడ్పీ మాజీ చైర్మన్, మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజుతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను బహుకరించారు. అనంతరం అదే గ్రామంలో బీ.ఆర్.యస్ పార్టీ మండల నాయకులు చావా వేణు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఖమ్మంపాడు గ్రామంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బట్ట అంజన బాబు



**మధిర ఆగస్టు 28 (సికె న్యూస్)ప్రతినిధి.**మధిర మండలం ఖమ్మంపాడు గ్రామంలో ఈరోజు నవ శకం అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ కార్యాలయం నందు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ బట్ట అంజన బాబు వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దొండపాటి ఉషారాణి మరియు గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారుద

## ప్రజాప్రతినిధులు కు రాఖీ కట్టిన ఎమ్మెల్యే సతీమణి



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే గృహం నందు రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి పటేల్ ప్రభాకర్ రెడ్డి, జి. వేణుగోపాల్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచులు అధ్యక్షులు రాజశేఖర్, నాయకులు తుమ్మల నర్సింహాలు యాదవ్, అజయ్, గోవిందు, నాగన్న, సోదరులకు రాఖీ కట్టారు. రక్షాబంధన్ శు భాకాంక్షలు తెలిపారు.

అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అన్నారు. ఈ మంచి అనుబంధాన్ని, ఆప్యాయతల పర్వదినం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలన్నారు. ఈ పండుగను అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు ప్రతిరూపం రక్షాబంధన్ పండుగను తెలిపారు.

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి రాఖీ కట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ , సర్పంచులు, సోదరీమణులు...



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల ఎమ్మెల్యే స్వగృహం నందు రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి గారు, సర్పంచులు, సోదరీమణులు రాఖీ కట్టారు. రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అన్నారు. ఈ మంచి అనుబంధాన్ని, ఆప్యాయతల పర్వదినం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలన్నారు. ఈ పండుగను అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు ప్రతిరూపం రక్షాబంధన్ పండుగను తెలిపారు.

## శివకేశవ్ ట్రేడర్స్ ఫర్టిలైజర్ ఢ పెస్టిసైడ్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే




**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల నియోజకవర్గం కె. టి దొడ్డి మండలం పరిధిలో మైలగడ్డ గ్రామంలో సమీపంలో నందు శివ కేశవ్ ట్రేడర్స్ ఫర్టిలైజర్ ఢ పెస్టిసైడ్స్ ను ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే కి షాప్ యజమాని జయన్న ,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు...ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ హనుమంతు, జిల్లా సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, జి. వేణుగోపాల్, జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచులు జయన్న, నారాయణ, నాయకులు వెంకన్న గౌడ్, గోపి, వీరేష్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ సుష్మా హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స






### 45 ఏళ్ల గిరిజన మహిళ కడుపులో 5 కిలోల కణితి తొలగింపు..
### రక్తహీనతతో ప్రాణాపాయ స్థితిలో ఉండగా విజయవంతంగా ఆపరేషన్

**ఆగస్టు 28 (సీ కే న్యూస్) చేగుంట (తూప్రాన్)**తీవ్రమైన కడుపునొప్పి, నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో కొంతకాలంగా బాధపడుతున్న ఓ గిరిజన మహిళకు తూప్రాన్‌లోని సుష్మా హాస్పిటల్ వైద్యులు అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి కడుపులో ఉన్న భారీ కణితిని విజయవంతంగా తొలగించారు. సుమారు 5 కిలోల బరువున్న కణితిని శస్త్రచికిత్స ద్వారా తొలగించడంతో బాధితురాలు ప్రస్తుతం కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం సీతారాంపల్లి తండాకు చెందిన అజ్మీరా రమేష్ భార్య అజ్మీరా సజ్జి (45) గత కొంతకాలంగా నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో పాటు తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నారు. క్రమంగా ఆమె ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో కుటుంబ సభ్యులు వైద్యులను సంప్రదించారు.

స్కానింగ్‌లో బయటపడిన భారీ కణితి

ఈ నెల ఆగస్టు 21న స్కానింగ్ నిర్వహించగా, సజ్జి కడుపులో సుమారు 5 కిలోల బరువున్న భారీ కణితి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కణితి కారణంగా ఆమెకు నెలసరి సమయంలో అధిక రక్తస్రావం జరుగుతుండటంతో శరీరంలో రక్తం గణనీయంగా తగ్గిపోయింది. దీంతో ఆమె హిమోగ్లోబిన్ స్థాయి కేవలం 6 గ్రాములకు పడిపోయింది.

తీవ్రమైన రక్తహీనత కారణంగా ఆమె ఎంతో నీరసంగా ఉండటంతో పాటు కళ్లుతిరగడం, ఆకలి లేకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్యులు గుర్తించారు. పరిస్థితిని అత్యవసరంగా పరిగణించిన వైద్య బృందం ముందుగా అవసరమైన వైద్య చర్యలు చేపట్టి బి పాజిటివ్ గ్రూపు రక్తాన్ని ఎక్కించి శస్త్రచికిత్సకు సిద్ధం చేసింది.

నిష్ణాతులైన వైద్యుల ఆధ్వర్యంలో ఆపరేషన్

స్కానింగ్ రిపోర్టులను నిశితంగా పరిశీలించిన అనంతరం ఆగస్టు 22న సుష్మా హాస్పిటల్‌లో నిష్ణాతులైన వైద్య బృందం శస్త్రచికిత్స నిర్వహించింది. కడుపులో ఇంత భారీ కణితి ఉండటాన్ని గుర్తించి, రోగి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి, అవసరమైన రక్తాన్ని అందుబాటులో ఉంచి, నిపుణుల బృందంతో శస్త్రచికిత్స చేయడం ద్వారా రోగికి మెరుగైన వైద్యం అందించగలిగామని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.

సకాలంలో వైద్య పరీక్షలు అవసరం


నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, తరచూ కడుపునొప్పి, నీరసం, తల తిరగడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచిస్తున్నారు.సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా శరీరంలో ఏర్పడే సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తూప్రాన్‌లోని సుష్మా హాస్పిటల్‌లో నిష్ణాతులైన వైద్య బృందం ఆధ్వర్యంలో 5 కిలోల భారీ కణితిని విజయవంతంగా తొలగించడంతో రోగి కుటుంబ సభ్యులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గైనకాలజిస్ట్

సర్జన్ డాక్టర్ హేమ్రాజ్ సింగ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, అనస్తీషియా వైద్యులు డాక్టర్ తిరుపతి, డాక్టర్ ప్రదీప్ సింహ, డాక్టర్ సుష్మాదేవి నేతృత్వంలో వైద్య బృందం ఎంతో జాగ్రత్తగా శస్త్రచికిత్స చేసి కడుపులో ఉన్న సుమారు 5 కిలోల కణితిని విజయవంతంగా తొలగించింది. తీవ్రమైన రక్తహీనతతో ఉన్న రోగికి శస్త్రచికిత్స నిర్వహించడం వైద్య బృందానికి సవాల్‌గా ఉన్నప్పటికీ, ముందస్తు వైద్య ఏర్పాట్లు, నిపుణుల పర్యవేక్షణతో ఆపరేషన్ విజయవంతంగా పూర్తయింది.

వైద్యుల సమన్వయంతో విజయవంతమైన చికిత్స

ఈ ప్రత్యేక శస్త్రచికిత్స విజయవంతం కావడంలో వైద్యులతో పాటు ఆసుపత్రి సిబ్బంది సమన్వయం కీలకంగా నిలిచింది. 28వ తేదీ శుక్రవారం ఉదయం పేషెంట్ ఆరోగ్యంగా ఉండటం తో డిశ్చార్జి చేసినట్లు డాక్టర్ ప్రదీప్ సింహ తెలిపారు.శస్త్రచికిత్స సమయంలో స్టాఫ్ లక్ష్మి, ఆర్. సునీత, సందీప్, సుమన్, నవీన్, రజనీకాంత్ తదితరులు వైద్య బృందానికి సహకరించారు.

# వరిగుంతం పంచాయతీలో నిధులపై ఆరోపణలు.. ఒకే పనికి రెండు బిల్లులా?

- ఒకే పైపులైన్ ఫొటోను మళ్లీ అప్‌లోడ్ చేసి బిల్లులు చెల్లించారంటున్న గ్రామస్తులు
- రూ.6.03.370లక్షలకుపైగా నిధుల వినియోగంపై సమగ్ర విచారణకు డిమాండ్
- తొమ్మిది నెలల్లో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని ఆరోపణ

**సి.కె. న్యూస్, మెదక్ జిల్లా, కొల్చారం:**మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామపంచాయతీలో పంచాయతీ నిధుల వినియోగంపై గ్రామస్తులు పలు అనుమానాలు, ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీకి వచ్చిన నిధులను ఏ పనులకు ఖర్చు చేశారు? చేసిన పనులకు సంబంధించిన బిల్లులు, ఎంబీలు, వౌచర్లు సక్రమంగా ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**ఒకే పనికి రెండుసార్లు బిల్లులు చెల్లించారా?**

2023లో చేపట్టిన కొన్ని పనులకు సంబంధించిన ఫొటోలను మళ్లీ ఉపయోగించి, అదే పనులు చేసినట్లుగా బిల్లులు పొందినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పైపులైన్ మరమ్మతుల పేరుతో ఒకే ప్రాంతానికి సంబంధించిన ఫొటోలను మళ్లీ అప్‌లోడ్ చేసి వేర్వేరు మొత్తాలకు బిల్లులు చెల్లించినట్లు వారు పేర్కొంటున్నారు.

ఒక పనికి సంబంధించిన ఎం.బీ.లో రూ.2.20 లక్షల మేర మాత్రమే నమోదు ఉన్నప్పటికీ, రూ.3. లక్షలు ఎలా చెల్లించారనే అనుమానం గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత రికార్డులను అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.

**పైపులైన్ పనుల పేరుతో పలు చెల్లింపుల ఆరోపణ**

పైపులైన్ మరమ్మతుల పేరుతో రూ.1.25 లక్షలు చెల్లించినట్లు, అదే పనికి సంబంధించిన ఫొటోలను మళ్లీ ఉపయోగించి మరో రూ.1.83 లక్షలు చెల్లించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అలాగే చిన్నచిన్న పైపులైన్ మరమ్మతులకు రూ.24 వేల చొప్పున చెల్లింపులు జరిగినట్లు, మరోసారి అదే పైపులైన్ ఫొటోను ఉపయోగించి రూ.49 వేల మేర బిల్లు చెల్లించినట్లు వారు పేర్కొంటున్నారు.

అయితే ఈ చెల్లింపులు వాస్తవంగా ఏ పనులకు సంబంధించినవి, పనులు జరిగిన ప్రదేశాలు ఏమిటి, బిల్లులు ఎవరి పేరుతో జారీ అయ్యాయి, ఎం.బీలు మరియు వౌచర్లలో ఏముంది అనే విషయాలను అధికారుల విచారణలోనే నిర్ధారించాల్సి ఉంది.

**రూ.6.03 లక్షల నిధులపై అనుమానాలు**

తమకు అందిన సమాచారం ప్రకారం ఇప్పటివరకు సుమారు రూ.6,03,370 పంచాయతీ నిధులు ఖర్చు అయినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అయితే నిధులకు తగ్గట్టుగా గ్రామంలో అభివృద్ధి పనులు కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సర్పంచ్ కుటుంబ సభ్యులు లేదా సంబంధిత వ్యక్తుల ఖాతాల్లోకి పంచాయతీ నిధులు బదిలీ/చెల్లింపులు జరిగాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఆయా లావాదేవీలు చట్టబద్ధమైనవేనా, వాటికి పనుల ఆధారాలు, బిల్లులు, అనుమతులు ఉన్నాయా అనే విషయాలను అధికారులు పరిశీలించాల్సి ఉంది.

**తొమ్మిది నెలల్లో ఒక్క పని కూడా జరగలేదంటున్న గ్రామస్తులు**

సర్పంచ్ బాధ్యతలు చేపట్టి సుమారు తొమ్మిది నెలలు గడుస్తున్నప్పటికీ గ్రామంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి పని జరగలేదని కొందరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధిలైట్లు, తాగునీరు తదితర సమస్యలు ఉన్నప్పటికీ వాటిపై తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు అంటున్నారు.

"అభివృద్ధి పనులు కనిపించడం లేదు.. కానీ పంచాయతీ నిధులు మాత్రం ఖర్చవుతున్నాయి. ఏ పనికి ఎంత ఖర్చు చేశారు? పనులు ఎక్కడ జరిగాయి? బిల్లులు ఎవరి పేరుతో చెల్లించారు?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

**ఎంపీడీవో, డీపీవో జోక్యం చేసుకోవాలని డిమాండ్**

వరిగుంతం గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై ఎంపీడీవో, డీపీవో అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో చేసిన పనుల ఫొటోలు, ప్రస్తుత బిల్లులకు జత చేసిన ఫొటోలు, ఎం.బీ. రికార్డులు, వౌచర్లు, చెక్/ఆన్‌లైన్ చెల్లింపులు, బ్యాంకు లావాదేవీలు తదితరాలను పూర్తిగా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

నిధుల వినియోగంలో అక్రమాలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణలు అధికారికంగా నిర్ధారణ కాలేదు. ఆరోపణలకు సంబంధించి వరిగుంతం సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి లేదా సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉంది. వారి వివరణ లభిస్తే ప్రచురించబడుతుంది.

## వెన్నెముక సమస్యతో బాధపడుతున్న మహిళకు రూ.5 లక్షల ఎల్‌ఓసీ

**పేషంట్ కుమారుడికి సీఎం లేఖ అందజేసిన చిన్నారెడ్డి**



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:**

తీవ్రమైన వెన్నెముక సమస్యతో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న నారాయణపేట జిల్లా మద్దూరు మండలం పెద్రిపాడ్ గ్రామానికి చెందిన అన్నసారం పద్మమ్మకు వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ.5 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసీ) మంజూరైంది.

శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన 251వ సీఎం ప్రజావాణి కార్యక్రమానికి పద్మమ్మ కుమారుడు రాజశేఖర్ రెడ్డి హాజరై తమ సమస్యను సీఎం ప్రజావాణి స్టేట్ ఇన్‌చార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో నిమ్స్ వైద్యులు అందించిన ఎస్టిమేషన్, రోగి వివరాలను సీఎం కార్యాలయానికి పంపించగా, రూ.5 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేస్తూ నిమ్స్ డైరెక్టర్‌కు లేఖ జారీ అయింది.

ఎల్‌ఓసీ ద్వారా రోగికి డబ్బులు చెల్లించకుండా చికిత్స అందించాలని, చికిత్స అనంతరం బిల్లులను సీఎం కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. తమ సమస్యపై వెంటనే స్పందించి ఎల్‌ఓసీ మంజూరు చేయించిన చిన్నారెడ్డికి పద్మమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గుండెపోటుతో పారిశుద్ధ కార్మికుడు మృతి



**ఆగస్టు 28 (సీ కే న్యూస్) చేగుంట**

చేగుంట) చిన్న శంకరంపేట్ చిన్న శంకరం పేట్ మండల పరిధిలోని జంగారాయి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికుడు పోతరాజు పోచయ్య(40 )రాత్రి భోజనం చేసి నిద్రించగా నిద్రలోనే గుండెపోటుతో మరణించాడు, గతంలో ట్రాన్స్కో లో అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేసిన ఆయన ప్రస్తుతం గ్రామంలో పారిశుద్ధ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు వారి అంతక్రియలకు గ్రామ ప్రజల ఆర్థిక సహాయం అందజేశారు,

# చింతకాని మండలంలో పర్యటించిన మాజీ ఎంపీ నామ



**నూతన వధూవరులకు నామ ఆశీస్సులు**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం చింతకాని మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా నేరేడ గ్రామ వాస్తవ్యులు నన్నక కోటయ్య కుమారుడు రవితేజ వివాహం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ముత్తం శ్రీనివాసరావు--శిరీష దంపతుల కుమార్తె సింధుతో గురువారం ఉదయం జరిగిన నేపథ్యంలో, నూతన వధూవరుల స్వగృహంలో శుక్రవారం నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో నామ పాల్గొన్నారు. స్వామివారి ప్రసాదం స్వీకరించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారికి వస్త్రాలను బహూకరించారు.

నామకు రాఖీలు కట్టిన మహిళలులి

అనంతరం ఆ గ్రామంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన పలువురు మహిళలు రాఖీ పండుగ సందర్భంగా నామ నాగేశ్వరరావుకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు స్వీట్ తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావుతో స్థానికులు ఉత్సాహంగా ఫొటోలు దిగారు.

గురిజాల హనుమంతరావును పరామర్శించిన నామలి

అంతకుముందు చింతకాని మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు ఇటీవల చిన్న శస్త్రచికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నామ నాగేశ్వరరావు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాదరావు, మంకెన రమేష్, వంకాయలపాటి లచ్చయ్య, తన్నీరు రవి, బొడ్డు వెంకటరామయ్య, గడ్డం శ్రీనివాసరావు, చాట్ల సురేష్, పోట్ల సీతయ్య, చెవుల ప్రసాద్, సోమా నాగేశ్వరరావు, సామినేని అప్పారావు, తుమ్మలపల్లి శ్రీనివాసరావు, పాల్నిడి కొండలరావు, సరిపూడి గోపి సందేశ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థిని చితకబాదిన టీచర్.. యాజమాన్యంపై కేసు నమోదు

- బాలుడిపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు తల్లి ఫిర్యాదు
- బోథ్ పోలీస్ స్టేషన్ లో కేసు
- బోథ్ ఎస్ఐ వి పురుషోత్తం




**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్** బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న బాలుడిపై టీచర్ దాడి చేసిన ఘటనకు సంబంధించి టీచర్‌తో పాటు పాఠశాల యాజమాన్యంపై బోథ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు బోథ్ ఎస్ఐ వి పురుషోత్తం తెలిపారు.

ఫిర్యాదు ప్రకారం.. కుచలాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ తన కుమారుడు బోథ్ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నాడని తెలిపింది. ఈ నెల 27న ఉదయం సుమారు 11 గంటల సమయంలో బాలుడు తరగతి గదిలో ఉండగా, క్లాస్ టీచర్ అతడిని కొంతసేపు చెవులు పట్టించి, చెంపలు మరియు శరీరంపై కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

తరువాత ఇంటికి వచ్చిన బాలుడు ఏడుస్తుండటంతో తల్లిదండ్రులు గమనించగా, చెవి, చెంప తదితర ప్రాంతాల్లో గాయాలున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన వీడియో కూడా తమ వద్ద ఉందని ఫిర్యాదుదారు పోలీసులకు అందజేశారు.

ఈ ఫిర్యాదు మేరకు బోథ్ పోలీస్ స్టేషన్‌లో సంబంధిత సెక్షన్లు మరియు జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

పిల్లలపై ఎలాంటి హింసకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఆగస్టు 30 న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీ శే పల్లె ఉమా 8వ వర్ధంతి

- హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు

**అనంతపురం, ఆగస్టు 28 సి కె న్యూస్ ప్రతినిధి** :పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల,బాలాజీ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు అమృత మూర్తి కీ.శే పల్లె ఉమా 8 వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా ద్వారా వెల్లడించారు.రాప్తాడు మండలం ప్రసన్నాయన పంచాయతీలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఉన్న పల్లె ఉమా గారి ఘాట్ వద్ద ఆగస్టు 30 ఆదివారం ఉదయం 10 గంటలకు పల్లె కుటుంబ సభ్యులు పల్లె ఉమా గారికి ముందుగా ఘన నివాళులు అర్పించనున్నారు. ఈ వర్ధంతి వేడుకలకు పుట్టపర్తి నియోజవర్గంలోని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు సంబంధించిన టీడీపీ ,బిజెపి ,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులతోపాటు ముఖ్యంగా నియోజవర్గ ప్రజలు అనంతపురం జిల్లాలోని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు,మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పల్లె అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజవర్గ ప్రజలను కోరారు. ఇదే ఆహ్వానంగా భావించి పల్లె ఉమా వర్ధంతి వేడుకలకు ప్రజలు ,పల్లె అభిమానులు మరియు నియోజవర్గ ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు.

## కాలం మారినా వీడని బంధం.. వృద్ధాప్యంలోనూ చెరగని ఆత్మీయత



**సీకే న్యూస్, ఆగస్టు 28, ఇల్లందు ప్రతినిధి : -**మనుషుల మధ్య భౌతిక దూరాలు పెరుగుతున్న నేటి యాంత్రిక సమాజంలో మానవతా విలువలు, కల్మషం లేని అనుబంధాలు అరుదైపోతున్నాయి. చిన్ననాటి జ్ఞాపకాలను, రక్తసంబంధాల గొప్పతనాన్ని గుర్తుచేస్తూ.. ఏటా వచ్చే రక్షాబంధన్ (రాఖీ) పండుగ బంధాలలోని మాధుర్యాన్ని మరోసారి చాటిచెబుతోంది. ఆస్తిపాస్తుల గొడవలు, స్వార్థపూరిత ఆలోచనలతో తోబుట్టువులే శత్రువులుగా మారుతున్న నేటి రోజుల్లో.. ఈ చిత్రంలోని వృద్ధ సోదర సోదరీమణుల ఆత్మీయత సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోంది.జీవితాంతం తోడుండే రక్ష:బాల్యంలో కలిసి ఆడిన ఆటలు, పంచుకున్న గొడవలు కాలక్రమేణా మసకబారినా, తోబుట్టువుల మధ్య ఉండే ప్రేమమయ అనుబంధాలు మాత్రం వయసుతో పాటు పెరుగుతూనే ఉంటాయి. తలపండి, వృద్ధాప్యం పైబడినప్పటికీ.. తన తమ్ముడికి లేదా అన్నకు రాఖీ కట్టేటప్పుడు ఆ సోదరి ముఖంలో కనిపించే ఆనందం, అలాగే ఆమెను చూసి ఆ సోదరుడి కళ్లలో మెరిసే తృప్తి అమూల్యమైనవి. లోకమంతా దూరమైనా, కష్టసుఖాల్లో తోడుండేది కేవలం సొంత రక్తబంధమే అని ఈ చిత్రం నిరూపిస్తోంది.నేటి యువతరానికి ఆదర్శం:ప్రస్తుత తరం చిన్న చిన్న కారణాలకే కుటుంబాలకు, బంధాలకు దూరమవుతున్నారు. ఇలాంటి తరుణంలో, ఎలాంటి స్వార్థం ఆశించకుండా కేవలం ప్రేమ, బాధ్యతలతో ముడిపడి ఉండే ఇటువంటి సాంప్రదాయాలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయి. పండుగలు అంటే కేవలం ఒక రోజు జరుపుకునే వేడుకలు మాత్రమే కాదు; అవి మానవతా విలువలను, బంధాలలోని పవిత్రతను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించే జీవన వారధులు.ఎన్ని ఏళ్లు గడిచినా, ఎంతటి వృద్ధాప్యం వచ్చినా తోబుట్టువుల అనుబంధం ఎల్లప్పుడూ సజీవమైనదేనని ఈ పండుగ మరోసారి నిరూపించింది.

## TGMDC అధికారుల నిర్లక్ష్యం.. ప్రయాణికులకు శాపంగా మారింది.!

- "ఇసుక లారీల రద్దీని ఆపే వారే లేరా.?"
- "మంత్రులపై విమర్శలకి నిలువెత్తు నిదర్శనం, టి.జి.ఎం.డి.సి అధికారుల నిర్లక్ష్యమేనా.?"
- "పార్కింగ్ ఉంటేనే ఇసుక రీచులకి అనుమతి ఇవ్వాలంటూ ప్రయాణికుల డిమాండ్."
- "మంగపేట మండలం రమణక్కపేట రహదారులపై ఇసుక లారీల హవా.!"
- "జాతీయ రహదారులపై ఇష్టారాజ్య పార్కింగ్‌తో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు.
- "ఇసుక క్వారీల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారంటూ లారీ డ్రైవర్ల ఆరోపణలు."
- "అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు.. ప్రేక్షక పాత్రలో పీఓ?"



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్ "**

ములుగు జిల్లా మంగపేట మండలం రమణక్కపేట పరిసర ప్రాంతాల్లో ఇసుక లారీల హవా రోజురోజుకూ పెరుగుతోందని స్థానికులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక రవాణా పేరుతో భారీ వాహనాలు రహదారులపై ఇష్టారాజ్యంగా నిలిపివేయడంతో సాధారణ ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి...ముఖ్యంగా జాతీయ రహదారులపై ఇసుక లారీలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటమే కాకుండా ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని, రహదారిపై నిలిపి ఉంచిన భారీ లారీలు సరిగా కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు...ఇసుక రవాణాను క్రమబద్ధీకరించాల్సిన సంబంధిత అధికారులు, టి.జి.ఎం.డి.సి సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా లారీల పార్కింగ్ జరుగుతున్నప్పటికీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి..రహదారుల భద్రత, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని లారీలను నిర్దేశిత ప్రాంతాల్లోనే నిలిపేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..ఇదిలా ఉండగా ఇసుక క్వారీల వద్ద లారీ డ్రైవర్ల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారంటూ కొందరు డ్రైవర్లు ఆరోపిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపితే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వారు పేర్కొంటున్నారు..అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. ఆరోపణలు నిరాధారమైతే వాటిని ఖండించాలని, నిజం ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.. అదేవిధంగా ఇసుక వ్యవహారానికి సంబంధించి అధికార పార్టీకి చెందిన మంత్రులపై వివిధ ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్య ధోరణి అనుమానాలకు తావిస్తోందని పలువురు విమర్శిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇసుక లారీల యాజమాన్యం, డ్రైవర్లు నిబంధనలను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి...ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యపై సంబంధిత పీఓ స్థాయి అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. జాతీయ రహదారులపై ఇసుక లారీల ఇష్టారాజ్య పార్కింగ్‌కు అడ్డుకట్ట వేయడంతో పాటు, క్వారీల నిర్వహణ, ఇసుక రవాణా, వసూళ్ల వ్యవహారాలపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు...ఇసుక వ్యాపారం కంటే ప్రజల ప్రాణ భద్రతకే అధికారులు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, రహదారులపై ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ౧+వీణజ అధికారులు స్పందించి ఇసుక రవాణాపై కఠిన పర్యవేక్షణ చేపడతారా? లేక ఇదే పరిస్థితి కొనసాగుతుందా? అనేది వేచి చూడాలి..

## దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి ఆట పోటీలు.

**ఎం ఈ ఓ చింతకాని**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలంలోని దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు

చింతకాని మండలంలోని 0--18 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగ విద్యార్థులు (జఘాచీ) కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించబడుతున్నాయి.

ఈ ఆటల పోటీలు నేడు 29-08-2026 తేదీన మన భవిత కేంద్రం, కొదుమూరు నందు ఉదయం 10.00 గంటలకు నిర్వహించబడును.

కావున మండలంలోని దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్న వారికి సహాయకులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆటల పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు..

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రాఖీ కట్టిన జిల్లా నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 28.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ

మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని రాఖీ పండుగ సందర్భంగా దయ్యాల శ్రీశైలం కురుమ, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, యాదాద్రి భువనగిరి జిల్లా సతీమణి దయ్యాల నవనీత కలిసి రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా దయ్యాల నవనీత మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి గారికి రాఖీ కట్టి, ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.

అనంతరం దయ్యాల శ్రీశైలం కురుమ మాట్లాడుతూ.. ప్రజా సేవలో ముందుండే రాజగోపాల్ రెడ్డి గారికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రాఖీ కట్టిన జిల్లా నాయకులు .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 28.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన దయ్యాల నవనీత

హైదరాబాద్: రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని ఆయన నివాసంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీశైలం కురుమ గారి సతీమణి దయ్యాల నవనీత మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా దయ్యాల నవనీత మాట్లాడుతూ.. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల ఆత్మీయత, ప్రేమానురాగాలకు ప్రతీక అని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.

అనంతరం దయ్యాల శ్రీశైలం కురుమ, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, యాదాద్రి భువనగిరి జిల్లా మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఆయనకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని : శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. అన్నా--చెల్లెలు, అక్కా--తమ్ముడి మధ్య ఉన్న ఆప్యాయత, అనుబంధాన్ని చాటుతూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.



ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్‌మెంట్ ఇనుకుల దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రక్షాబంధన్ పండుగ అన్నా--చెల్లెలు, అక్కా--తమ్ముడి మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు కుటుంబ బంధాల విలువను తెలుసుకుని, పరస్పరం ప్రేమాభిమానాలతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్ సభ్యులు ఇనుకుల దివాకర్ రెడ్డి, వాహిని రెడ్డి, తిరుపతి రెడ్డి, సుధాకర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ తన్నీరురామారావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యార్లగడ్డకు రాఖీలు కట్టిన నియోజకవర్గ మహిళలు.

- ఎమ్మెల్యే యార్లగడ్డ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు.
- తిలకం దిద్ది మిఠాయిలు తినిపించిన మహిళలు.
- రాఖీ సోదర--సోదరీమణుల అనుబంధానికి ప్రతీక యార్లగడ్డ.
- మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.





**విజయవాడ, సి కె న్యూస్ ప్రతినిధి** విజయవాడ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు గన్నవరం నియోజకవర్గానికి చెందిన మహిళా సోదరమణిలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు నుదుటన తిలకం దిద్ది, మిఠాయిలు తినిపించారు. అనంతరం యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సోదర, సోదరీమణుల ఆప్యాయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే పండుగ అని అన్నారు. ఇలాంటి పండుగలు కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే పి 4 లక్ష్యం




**అనకాపల్లి సి కె న్యూస్ ప్రతినిధి** ఆర్థిక అసమానతలు తొలగించడం, పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పి4, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అమలు తీరు పై అన్ని జిల్లాల కలెక్టర్లు, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, విజన్ యూనిట్ సభ్యులతో రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి వీడియో సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరి తలసరి ఆదాయం మెరుగుపడాలి, సంపద పెరిగితేనే పేదరికాన్ని నిర్మూలించగలమని చంద్రబాబు నాయుడు చెప్పారు. అప్పుడే రాష్ట్రం లోని ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ, సంక్షేమం అందరికీ అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. సమస్య పరిష్కారానికి అన్వేషణ ముఖ్యం, తద్వారా పరిష్కారంతోపాటు మెరుగైన సేవలు అందించగలమన్నారు. విజన్ 2047 లక్ష్యంతో స్వర్ణ నియోజకవర్గ విజన్ యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, విజన్ యూనిట్ సభ్యులు, అసోసియేట్ ప్రొఫెసర్లు చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రభుత్వానికి, పరిపాలన వ్యవస్థకు మరింత గౌరవం లభిస్తుందన్నారు. ప్రజలు సుభిక్షంగా ఉండటానికి ఇదొక మార్గమని ఆయన సూచించారు. సృజనాత్మకతతో పనిచేసి, సంపద సృష్టిలో భాగస్వాములు కావాలని మార్గనిర్దేశం చేశారు. వ్యవసాయ రంగంలో ఉద్యాన పంటలకు అధిక ప్రాధాన్యత కల్పించడం ద్వారా ఉత్పత్తులు పెరుగుతాయి. తక్కువ పెట్టుబడితో లాభసాటి వ్యవసాయంగా మారుతుందన్నారు. ప్రజల సానుకూల స్పందన స్థాయిని బాగా పెంచాలన్నారు. పోటీతత్వం, స్ఫూర్తిగా చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన వివరించారు. భూమిని పచ్చగా ఉంచితే వాతావరణం మెరుగుపడుతుంది, అదే సమయంలో ఎల్ నినో నుంచి తప్పించుకోగలమన్నారు. ఆ దిశగా వినూత్న మైన ఆలోచనల వైపు అడుగులు వేయాలి, మీరంతా కలిసి పనిచేయాలని సూచనలు చేశారు. సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ మినీ సమావేశ మందిరం నుండి సిపిఓ రామారావు డిఆర్డిఏ పిడి సచిదేవి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో చిక్కిన ములుగు జిల్లా మాజీ మైనింగ్ అధికారి బొజ్జ జయరాజ్.

- “ఏసీబీ కొరడా.. రూ.3.06 కోట్ల అక్రమాస్తులు గుర్తింపు.!”
- “బొజ్జ జయరాజ్‌పై అక్రమాస్తుల కేసు నమోదు.. 8 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు.”
- “డ్రైవర్ ఫోన్‌లో రూ.24.80 లక్షల లావాదేవీల గుర్తింపు.!”
- “ఇసుక రవాణాదారుల నుంచి వసూళ్లపై ఆరా.!”
- “పీసీ యాక్ట్ కింద కేసు.. జుడీషియల్ కస్టడీకి భూపాలపల్లి మైనింగ్ అధికారి జయరాజ్ తరలింపు”



**“ములుగు జిల్లా సి కె ప్రతినిధి భార్గవ్”**ములుగు జిల్లా మాజీ మైనింగ్ అధికారి పై ఏసీబీ త్రిశూల వ్యూహం, మైన్స్ అండ్ జియాలజీ శాఖలో పనిచేస్తున్న ఓ ఉన్నతాధికారిపై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అక్రమాస్తుల కేసు నమోదు చేయడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణల నేపథ్యంలో బొజ్జ జయరాజ్ ఏసీబీ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మైన్స్ అండ్ జియాలజీ శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనకు ప్రస్తుతం వరంగల్ డిప్యూటీ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్.ఏ.సి) ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు...అక్రమాస్తులకు సంబంధించిన సమాచారంపై దృష్టి సారించిన ఏసీబీ అధికారులు ఆగస్టు 27న ఏకకాలంలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. అధికారి నివాసంతో పాటు ఆయనకు సంబంధించినవిగా భావిస్తున్న ఆస్తులు, బంధువులు, సన్నిహితులు, సహచరులకు సంబంధించిన సుమారు 8 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో ప్రాథమిక సోదాలు చేపట్టినట్లు సమాచారం..సోదాల సందర్భంగా ఆస్తులకు సంబంధించిన పత్రాలు, బ్యాంకు లావాదేవీలు, నగదు వ్యవహారాలు, ఇతర ఆర్థిక లావాదేవీలను అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. ఈ తనిఖీల్లో అధికారిక లెక్కల ప్రకారం సుమారు రూ. 3.06 కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తించినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. అయితే ఆయా ఆస్తుల బహిరంగ మార్కెట్ విలువ మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి..ఏసీబీ సోదాల్లో భాగంగా అధికారి డ్రైవర్ మొబైల్ ఫోన్‌ను పరిశీలించగా కీలక ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు బయటపడినట్లు సమాచారం. డ్రైవర్ మొబైల్‌లో సుమారు రూ. 24.80 లక్షల నగదు లావాదేవీలు అధికారి కుమార్తె బ్యాంకు ఖాతాకు బదిలీ అయినట్లు ఏసీబీ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది..ఈ నగదు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరి ద్వారా బదిలీ అయింది? దాని వెనుక ఉన్న ఆర్థిక లావాదేవీల స్వరూపం ఏమిటి? అనే కోణాల్లో అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం...ఇసుక రవాణా చేసే వ్యక్తుల నుంచి డబ్బులు వసూలు చేసి సంబంధిత లావాదేవీలు నిర్వహించినట్లు డ్రైవర్ ద్వారా ఏసీబీ అధికారులు సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. దీంతో మైనింగ్, ఇసుక రవాణాకు సంబంధించిన వ్యవహారాల్లో అక్రమ వసూళ్లు జరిగాయా? వాటికి అధికారిక వ్యవస్థలో మరెవరైనా సహకరించారా? అనే అంశాలపై కూడా దర్యాప్తు సాగుతున్నట్లు సమాచారం...ఇసుక రవాణాకు సంబంధించిన అనుమతులు, వాహనాల కదలికలు, చలానాలు, బ్యాంకు లావాదేవీలు, సంబంధిత వ్యక్తులతో ఉన్న ఆర్థిక సంబంధాలపై ఏసీబీ అధికారులు మరింత లోతుగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది...సోదాల్లో గుర్తించిన ఆస్తులకు సంబంధించిన పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. స్థిరాస్తులు, బ్యాంకు ఖాతాలు, నగదు లావాదేవీలు, పెట్టుబడులు తదితర అంశాలను ఆదాయ వనరులతో పోల్చి చూసే ప్రక్రియ కొనసాగుతున్నట్లు సమాచారం. అధికారి అధికారిక ఆదాయం ఎంత? అందుకు అనుగుణంగా ఆస్తులు ఉన్నాయా? లేక ఆదాయానికి మించి ఆస్తులు సమకూర్చుకున్నారా? అనే అంశాలను ఏసీబీ అధికారులు నిర్ధారించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది...ఈ వ్యవహారంపై తెలంగాణ ఏసీబీ అధికారులు ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్, 1988లోని సెక్షన్ 13(1)(బి) ఆర్/డబ్ల్యు 13(2) కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. అనంతరం నిందితుడిని జుడీషియల్ కస్టడీకి తరలించినట్లు అధికారులు తెలిపారు..ఈ కేసులో ఇప్పటివరకు గుర్తించిన ఆస్తులు, ఆర్థిక లావాదేవీలతో పాటు మరిన్ని ఆస్తులు వెలుగులోకి వచ్చే అవకాశముందా? ఇతర వ్యక్తులకు ఈ వ్యవహారంతో సంబంధం ఉందా? అనే కోణాల్లో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది...అక్రమాస్తుల వ్యవహారంలో ఏసీబీ చేపట్టిన ఈ సోదాలు మైన్స్, ఇసుక రవాణా రంగాల్లో కలకలం రేపుతున్నాయి. దర్యాప్తు పూర్తయితే మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాల్లో చర్చ జరుగుతోంది...


PRESS NOTE No: DATE: 27-08-2026

Case of Disproportionate Assets registered against an Assistant Director, Mines & Geology Department, presently holding FAC of Deputy Director, Mines & Geology Department, Warangal

A case of Disproportionate Assets to the known sources of income was registered by ACB, Warangal Range against Sri Bojja Jaya Raju, Assistant Director, Mines & Geology Department, Jayashankar Bhupalpally District, presently holding Full Additional Charge (FAC) of Deputy Director, Mines & Geology Department, Warangal, as he is alleged to have acquired assets by indulging in corrupt practices and dubious means during his service. As this is an offence punishable under Section 13(1)(b) r/w 13(2) of the Prevention of Corruption Act, 1988 (as amended in 2018), preliminary searches were conducted on 27.08.2026 at 8 places relating to the accused officer, his relatives and associates.

During the searches, several property documents and assets were identified, viz., (1) One G+2 Building at Boduppal, Hyderabad, valued at approximately Rs.40,00,000/-; (2) One Flat at KPHB Colony, Hyderabad, valued at approximately Rs.32,81,000/-; (3) Five plots, including two plots at Keesara and one plot each at Thungathurthy, Toopran and Suryapet, valued at approximately Rs.15,77,469/-; (4) Agricultural land admeasuring 3.21 acres, valued at approximately Rs.8,00,000/-; (5) Net cash of Rs.10,03,640/-; (6) LIC and Max Life savings amounting to approximately Rs.19,86,104/-; (7) Three four-wheelers and two two-wheelers, valued at approximately Rs.40,00,000/-; (8) Post Office Savings amounting to approximately Rs.20,86,175/-; (9) Gold ornaments weighing 629 grams, valued at approximately Rs.37,23,430/-; (10) Household articles valued at approximately Rs.10,67,740/-; and (11) Bank balances in three accounts amounting to approximately Rs.71,27,619/-.

During the course of searches and preliminary enquiry, based on the information available in the mobile phone of Sri Sattunuri Yadaiah, Driver of the accused officer, and the transaction details examined so far, it was prima facie found that an amount of approximately Rs.24.80 lakh was transferred through multiple transactions from the bank account of the driver to the bank account of the daughter of the accused officer. During the course of enquiry, the driver has stated that the said amount was allegedly collected from persons involved in sand transportation and related activities and transferred to the account of the daughter of the accused officer. Further investigation is underway to verify the source, nature and purpose of the said transactions and the alleged illegal gratification.

The total value of the assets identified so far is approximately Rs.3,06,53,177/- (Rupees Three Crore Six Lakh Fifty-Three Thousand One Hundred and Seventy-Seven only). Further verification regarding additional assets is underway. The market value of the above immovable properties is expected to be much higher than their official/document value.

The investigation is under progress.

CELL PHONE NUMBER – 1064 (TOLL FREE NUMBER):

In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number 1064 of ACB for taking action as per law. ACB Telangana can also be contacted through social media platforms. The name and details of the victim/complainant will be kept secret.

P.R.O 27/8/26
Anti-Corruption Bureau,
TS., Hyderabad.

# జల హారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి





- వచ్చేనెల 2న పాయకరావుపేటకు సీఎం చంద్రబాబు రాక
- జలహారతి కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు
- అధికారులతో మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర సమీక్ష



**నక్కపల్లి, సి కె న్యూస్ ప్రతినిధి** పాయకరావుపేట నియోజకవర్గంలో సెప్టెంబర్ 2న నిర్వహించే జలహారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సెప్టెంబర్ 2న అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం నక్కపల్లిలో హోం మంత్రి వంగలపూడి అనిత నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు సమగ్రంగా వివరించగా మంత్రులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. సీఎం చంద్రబాబు పాయకరావుపేట నియోజకవర్గానికి మూడోసారి రాబోతున్నారని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఎప్పటి నుంచో ఆంధ్రప్రదేశ్ ప్రజల కలగా ఉందని, ఆ కలను సాకారం చేస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబు అని పేర్కొన్నారు. సముద్రంలో కలిసిపోతున్న గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందని హోం మంత్రి అన్నారు. గోదావరి జలాలు అందుబాటులోకి రావడం వల్ల అనకాపల్లి జిల్లాలోని రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని గోదావరి జలాలకు ఘనంగా స్వాగతం పలికేందుకు ప్రజలు, అధికారులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీఎం పర్యటన సందర్భంగా ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి వంటిదని అన్నారు. సీఎం పర్యటనలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులకు సూచించారు. సీఎం పర్యటనకు వేలాది మంది ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కొల్లు రవీంద్ర సూచించారు. సభా ప్రాంగణం, రహదారులు, పార్కింగ్, తాగునీరు, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకురావడం ద్వారా ఈ ప్రాంత వ్యవసాయానికి మరింత ఊతం లభిస్తుందని మంత్రులు పేర్కొన్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేయడంతో పాటు జలహారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.